



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

బుధవారం | 28 | జనవరి | 2026 ◆ పేజీలు : 2

### పారదర్శకంగా మునిసిపల్...

# ఎన్నికల నిర్వహణ

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

- మునిసిపల్ ఎన్నికల నిర్వహణపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పారదర్శక నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల అదనపు కలెక్టర్లు,పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు,పర్యవేక్షణ బృందాలు,పిఓలు, ఎపిఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో

మిగతా 2 లో...






# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

- పుర.. పోరులో.. రాజకీయ పార్టీలు సై..

**ఖమ్మం వైరా: జనవరి 27 ప్రజా జ్యోతి** రాజకీయ నాయకులు ఎప్పుడు, ఎప్పుడా అని ఎదురు చూస్తున్న పురపాలక పోరు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఏడు కార్పొరేషన్లు 116 మున్సిపాలిటీలకు ఎన్నికల నగారా మోగింది. ఖమ్మం జిల్లాలో ఖమ్మం నగర కార్పొరేషన్ తో పాటు ఐదు మున్సిపాలిటీలకు ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకరణ జరగనుంది. వైరా, మధిర, సత్తుపల్లి నూతనంగా ఏర్పడ్డ కల్లూరు, ధమసలాపురం పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి, అధికారులు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రధాన పార్టీలు ఆర్థిక బలం ఉన్న అభ్యర్థులను రంగంలోకి దించడానికి అధిక ప్రాదాన్యత ఇస్తున్నట్టు తెలుస్తుంది. నేటి నుండి నామినేషన్ ప్రక్రియ మొదలుపెట్టి ఈనెల 30 వరకు స్వీకరిస్తారు 31 స్క్రూట్ ని చేసి, మూడో తేదీ వరకు విత్ డ్రా సమయం ఇస్తారు. ఫిబ్రవరి 11 ఎన్నికలు నిర్వహిస్తారు, 13న ఫలితాలు వెలువడున్నాయి.




- క్రికెట్లో హర్మన్ ప్రీత్ కౌర్,అంతరిక్షంను చుట్టిన సునీత విలియమ్స్ కూడా మహిళామణులే
- మహిళా క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించిన మాజీ మిసెస్ ఇండియా డాక్టర్ మహమ్మద్ ఫర్హా

### సామాజిక మార్పుకు..

# ప్రతినిధులు మీరు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సామాజిక మార్పుకు ప్రతినిధులు మీరు అని, క్రికెట్లో రంగంలో హర్మన్ ప్రీత్ కౌర్, అంతరిక్షంను చుట్టిన సునీత విలియమ్స్ కూడా మహిళా మణులేనని మహిళలు పురుషులలతో పాటు ఎందులోనూ తీసిపోరని మాజీ మిసెస్ ఇండియా, హైకోర్ట్ అడ్వకేట్ డాక్టర్ మహమ్మద్ ఫర్హా. అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ క్రీడా మైదానంలో మహిళా క్రికెట్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఇందిరాగాంధీ 5 వ జాతీయ మహిళ టి 20 క్రికెట్ టోర్నమెంట్ క్రీడాపోటీలు ఈనెల 25 నుంచి ప్రారంభం కావడం, తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడంతో రావడం జరిగిందని ఆమె అన్నారు. తాను విశ్వసించేది ఒక్కటే నని, క్రీడలు దేశ గౌరవాన్ని , ప్రపంచానికి చాటి చెబుతాయని ఆమె అన్నారు. జిల్లా నుంచి మొదలు కొని భారతదేశ ఖ్యాతిని ఇమ్మడింప చేయడంలో క్రీడల పాత్ర ఎంతో గొప్పదని ఆమె ఉద్ఘాటించారు. భారతదేశం తరపున రిప్రజెంట్ చేసేవిధంగా కృషి చేస్తారని, మహిళా క్రీడాకారులకు తన మద్దతు ఎల్లపుడూ ఉంటుందన్నారు.క్రీడలలో సమానత్వం,ఆత్మ విశ్వాసం,నాయకత్వ లక్షణాలు, పట్టుదలను ప్రదర్శిస్తూ, రూఢిగత మైన సామాజిక నియమాలను బద్దలు కొడుతున్నారని, భారత దేశం, ప్రపంచవ్యాప్తంగా మహిళలు వివిధ క్రీడలలో అద్భుతమైన విజయాలు సాధిస్తూ, మహిళా సాధికారతకు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, క్రీడా రంగంలో మహిళా క్రీడాకారుల ప్రధాన పాత్ర పోషించడం



మిగతా 2 లో...

## పారదర్శకంగా మునిసిపల్ ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు,నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.పారదర్శకంగా,నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా,నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, కల్లూరు, మధిర, వైరా, సత్తుపల్లి పరిధిలో 117 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పిఓ లు, ఓపిఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా,డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, ఆర్టిఓ జగదీష్, డిసిఓ గంగాధర్,మునిసిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలి

- యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక బ్యాకింగ్ వ్యవస్థలో 5 రోజల పనిదినాలు అమలు చేయాలని కోరుతూ, (యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ) 9 ఉద్యోగ సంఘాలతో కలిసి మంగళవారం ఖమ్మం నగరంలోని ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ వైరా రోడ్ ఖమ్మం ఎదుట నిరసన తెలిపారు.ముందుగా ఉద్యోగులు అందరూ నిరసన కార్యక్రమంలో భాగంగా వైరా రోడ్ ఖమ్మంలో ర్యాలి నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా లో ఉన్న అన్ని బ్యాంక్ బ్రాంచిల నుండి 500 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సమ్మెను ఉద్దేశించి యు ఎఫ్ బి యు నాయకులు మాట్లాడుతూ.. దాదాపు 10 సంవత్సారాల నుండి పెండింగ్ లో వున్న 5 రోజల పనిదినాలు అదే డిమాండును పలు మార్లు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. ఈ మధ్య కాలంలో 2024 లో అమలు అయిన 12వ వేతన సవరణ బప్పందంలో కూడా 5 రోజుల పని దినాలును చేర్చడం జరిగిందన్నారు.ఈ అంశంపై ఐ బి ఎ తొ పలు మార్లు సమావేశం జరిపి, అమలు విషయాలను డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్శియల్ సర్వీసెస్ కు పంపించడం జరిగిందన్నారు.ఈ నెల 22, 23 న ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిగి విఫలమవడంతో అందుకే ఉద్యోగ సంఘాలతో కలిసి సమ్మెకు పిలుపు ఇచ్చాయని తెలిపారు.ఈ సమ్మెను ఉద్దేశిస్తూ యూ ఎఫ్ బి యూ నాయకులు షేక్. ఇబ్రహీం,రాంబాబు.రాజేష్,శివకుమార్,శ్రీకాంత్ కృష్ణారెడ్డి,మంగయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమ్మెకు ట్రేడ్ యూనియన్ నాయకులు, సీఐటీయూ కళ్యాణం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ సింగ్ నర్సింహారావు, సీతామహాలక్ష్మి , సంఘీభావం తెలిపారు.

# సామాజిక మార్పుకు ప్రతినిధులు మీరు

(మొదటి పేజీ తరువాయి...)

హర్షణీయమని అన్నారు. తులత క్రీడాకారులను పరిణయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ నిర్వహించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతీన్, ఏ డబ్ల్యు టి సి ఏ డైరెక్టర్ సందీప్ ఆర్య,అఫీషియల్స్ దేవేందర్ శుక్ల,అమర్ తదితరులు పాల్గొన్నారు. బాగా ఆడి రాష్ట్రానికి పేరు తీసుకు రండి.క్రీడారంగంలో గెలుపు ఓటములు సహజమని శక్తి వంచన లేకుండా క్రికెట్ రంగంలో తమ క్రీడా ప్రతిభను చాటుతూ బాగా ఆడి మీ రాష్ట్రానికి బండి తీసుకురావాలని అదే విధంగా భారతదేశం తరఫున ఆడే విధంగా మీ కృషి ఉండాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా జడ్పీ బ్రాంచ్ మేనేజర్ బ్యాంక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ ఇబ్రహీం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు చోటే బాబా అన్నారు. మంగళవారం సాయంత్రం క్రీడా పోటీల లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకొని పలు సూచనలు చేశారు. క్రీడా పోటీల వివరాలుఐదవ ఇందిరా గాంధీ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ ఛాంపియన్షిప్ మూడవరోజు జరిగిన మ్యాచ్ లు ఉదయం ఆంధ్ర, మహారాష్ట్ర,జట్లు తెలపడగా ఆంధ్రపై మహారాష్ట్ర జట్టు విజయం సాధించింది.రెండవ మ్యాచ్ ఉత్తరాఖండ్ వర్సెస్ ఉత్తర ప్రదేశ్ జట్లు తలపడగా ఉత్తరఖండ్ జట్టు విజయం సాధించింది.మూడవ మ్యాచ్ ఆంధ్ర వర్సెస్ విదర్భ జట్లు తలపడగా విదర్భ జట్టు విజయం సాధించింది.మంగళవారం సాయంత్రం ఆంధ్ర,విదర్భ జట్లు తలపడగా విదర్భ జట్టు విజయం సాధించిందిఆంధ్రప్రదేశ్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నారు బ్యాట్టింగ్ మహారాష్ట్ర 20 ఓవర్లలో 1వికెట్ కోల్పోయి 197 పరుగులు చేయగా మితాలి శర్మ 69బంతులలో 116పరుగులు 13×4,3×6,, ఆంధ్ర 20 ఓవర్లలో 128 పరుగులు చేసి ఓటమి పాలైనారు 69 పరుగుల తేడాతో మహారాష్ట్ర జట్టు విజయం సాధించింది,2వ మ్యాచ్ ఉత్తరఖండ్ vs ఉత్తర ప్రదేశ్, ఉత్తరఖాండ్ 20 ఓవర్లలో 152ఫర్ 4 వికెట్స్ రూపాలి 58 రన్స్, ఉత్తర ఖండ్ బౌలర్ షివి యాదవ్ 1.4ఓవర్లలో 4 పరుగులు ఇచ్చి 4 వికెట్స్ తీసుకున్నది,ఉత్తర్ ప్రదేశ్ 16.5 ఓవర్లలో 79 పరుగులకు ఎలాట్ అయిoంది, 73 పరుగుల తేడాతో ఉత్తర ఖండ్ విజయం సాధించింది 3వామ్యాచ్ విదర్భ జట్టు 137ఫర్ 5 పరుగులు చేయగా, సంస్కృతి 34రన్స్, సాధించారు. ఈనెల 28వ తేదీ ఉదయం ఢిల్లీ వి ఎస్ ఆంధ్ర ప్రదేశ్, జట్లు తెలపడనున్నాయి.

## చెరువు కట్టపై నాటిన ఈత మొక్కల పీకివేత

- కల్లుగీత కార్మికుల పొట్ట కొట్టిన కాంగ్రెస్ నేత ఉన్నం రాజశేఖర్
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బోడపట్ల సతీష్




**తిరుమలాయపాలెం జనవరి 27 (ప్రజాజ్యోతి )** తిరుమలాయపాలెం మండలం, దమ్మాయిగూడెం గ్రామం లో గ్రామ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గతంలో చెరువు కట్ట వెంట నాటిన ఈత చెట్ల మొక్కలను కొందరు వ్యక్తులు పీకివేయడం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత పొన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో చెరువుకట్టపై నాటిన ఈత మొక్కలను పీకి వేయటంతో చర్చనీయాంశంగా మారింది. ఈ మొక్కలను దమ్మాయిగూడెం గౌడ సంఘం సభ్యులు గ్రామ అభివృద్ధి పచ్చదనం కోసం సామూహికంగా నాటినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. చెరువు కట్ట బలంగా ఉండేందుకు, భూక్షయం నివారించేందుకు మరియు పర్యావరణ సమతుల్యత కోసం ఈత మొక్కలు ఉపయోగపడతాయని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గౌడ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. అయితే ఇటీవల కొందరు ఉద్దేశపూర్వకంగా ఆ మొక్కలను తొలగించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “ఇది గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే చర్య. పర్యావరణానికి హానికరమైన పని” అని గౌడ సంఘం నాయకులు అన్నారు. ఈ ఘటనపై సంబంధిత శాఖ అధికారులు విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవగాహన కల్పించాలని కోరుతున్నారు. అధికారులు త్వరగా స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆశిస్తున్నారు. ఇట్టి విషయంపై దమ్మాయిగూడెం ఉపసర్పంచ్ పున్నం రాజశేఖర్ వివరణ త్వరగా అవి చెత్తలో పిచ్చిముక్కలకు కనిపిస్తున్నాయని తొలగించడం జరిగిందని తెలపడంతో మనం రిపోర్టర్ ఆ మొక్కలు గత ఐదు సంవత్సరాల క్రితమే వేయడం జరిగిందని అవి చిన్న మొక్కలని మీకు కనిపించడం లేదని వివరణ కోరగా అతను సరైన సమాధానం చెప్పలేదు

## వైరా పురపాలక చైర్ పర్సన్ కాంగ్రెస్ అభ్యర్థిగా బొర్ర ఉమాదేవి

- ఉమాదేవి ఎంట్రీ తో మారిన రాజకీయ పరిణామం..
- మూడో వార్డు నుండి బరిలో.. చైర్ పర్సన్ పీఠమే లక్ష్యం..



**ఖమ్మం వైరా జనవరి 27 ప్రజా జ్యోతి** వైరా ఎన్నికలంటే బొర్రా కుటుంబానికి ప్రజలతో విడదీయరాని సంబంధం ఉంది. ఆ కుటుంబం నుండి మూడు తరాల ప్రజాప్రతినిధిలు పనిచేసిన చరిత్ర ఉంది. బొర్ర భద్రయ్య, దగ్గర నుండి ఆయన కుమారుడు బొర్ర వెంకటేశ్వరావు, ఆయన సతీమణి బొర్రా పద్మావతి, మూడో తరం బొర్ర రాజశేఖర్, బొర్ర ఉమాదేవి, వైరా మండల ప్రజలతో మమేకమై మొదటి ఎంపీపీగా, జడ్పిటిసిగా సర్పంచులుగా సొసైటీ అధ్యక్షులుగా, పనిచేసిన సుదీర్ఘ రాజకీయ కుటుంబం. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి మాజీ రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్ కి ఎటువంటి పదవి దక్కలేదు. ప్రజాదారణ ఉన్న రాజశేఖర్ కుటుంబానికి పదవి దక్కలేదనే అసంతృప్తి కాంగ్రెస్ పార్టీలోని ఒక వర్గంలో ఉంది. బీసీల్లో గౌడ సామాజిక వర్గానికి వైరా ప్రాంతానికి ఇప్పటికే మూడు పదవులు దక్కాయి ఇక భవిష్యత్తులో రాజశేఖర్ కి పదవి దక్కే అవకాశాలు లేవని తన అనుచరులు అసంతృప్తిగా ఉన్నారు. ఈ తరుణంలో బొర్ర ఉమాదేవి మూడో వార్డు నుండి బరిలో గెలిచి చైర్ పర్సన్ లక్ష్యంగా రాజకీయ పావులు కదుపు తున్నారు. ఆమె ఎన్నికల బర్లోకి రావడంతో రాజకీయం చదరంగంగా మారింది, ఇప్పటికే మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి కాంగ్రెస్ పార్టీ నుండి చైర్పర్సన్ అభ్యర్థిగా ప్రచారంలోకి వచ్చారు. ఇప్పుడు ఉమాదేవి రాకతో ఈ సంకట స్థితిని నుండి కాంగ్రెస్ పార్టీ ఏం చేయనుందో చూడాలి.

## గవర్నర్ ఎట్ హోమ్ వేడుకలో త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి

- విద్యా రంగంలో త్రివేణికి దక్కిన అరుదైన గౌరవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న త్రివేణి విద్యా సంస్థలకు మరో అరుదైన గౌరవం దక్కింది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లోక్ భవన్‌లో నిర్వహించిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఎట్ హోమ్ కార్యక్రమానికి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి కి ప్రత్యేక ఆహ్వానం అందింది.సోమవారం సాయంత్రం లోక్ భవన్ లాన్స్‌లో జరిగిన ఈ విశిష్ట వేడుకలో డాక్టర్ వీరేంద్ర చౌదరి పాల్గొని, గవర్నర్ ఆత్మీయ విందులో భాగమయ్యారు. రాష్ట్ర ప్రథమ పౌరుడి సమక్షంలో,పలువురు ప్రముఖులతో కలిసి ఈ వేడుకలో పాల్గొనడం త్రివేణి విద్యా సంస్థల నిరంతర కృషికి మరియు విద్యా ప్రస్థానానికి దక్కిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ గవర్నర్ నుండి ఈ ఆహ్వానం అందుకోవడం అరుదైన గౌరవంగా భావిస్తున్నాను. ఇది త్రివేణి కుటుంబ సభ్యులందరి సమిష్టి కృషికి దక్కిన ఫలితం.విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే మా ప్రయత్నానికి ఇటువంటి అపురూపమైన ఘట్టాలు ఎంతో స్ఫూర్తినిస్తాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల త్రివేణి విద్యా సంస్థల ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.